# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 10

సంపుటి: 58 సంచిక: 26

స్థాపితం 1930

26-6-1987

శుక్రవారం

12 పేజీలు రూపాయి


# ఢిల్లీవైపు ఎన్టీఆర్ దూసుకపోతుంటే కాంగ్రెస్ నిర్లిప్తతతో నిర్జీవమౌతూంది!

రాష్ట్రంలో ఇక్కడు జరుగనున్న రెండు ఉపఎన్నికలూ, రాష్ట్ర రాజకీయాలను శాసించేవిగా పరిణమిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. నెల్లూరు జిల్లాలోని కావలి తాడేపల్లిగూడెం, అలాగే ఈ రెండు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో తాడేపల్లిగూడెం వచ్చిన ఆయనే; రాష్ట్రంలో తానెప్పుడూ ఎవర్‌గ్రీన్ హీరోగా చలామణీ అవుతానని నిరూపించుకోవలసివుంది. ఈ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే హర్యానాలో ప్రతిపక్షాల గెలుపుకు తన ప్రచార ప్రభావం పనిచేసిందనే స్వంతదబ్బాను మరింత గట్టిగా ప్రయోగించుకోవచ్చు. వర్గాలలోనే మకాం పెట్టివున్నారు. డబ్బు విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఎన్టీఆర్ చైతన్యరథ యాత్ర పుంతనేవుంది.

ఇంకొక ప్రక్క కాంగ్రెస్ వారు లపా పీటని చేజిక్కించుకోవాలనే తపనవుంది కానీ వారిది కొందరు జంగాల చెక్కలే! మాటల్లో కన్పించే ఆవేశం చేతల్లో వుండదు. హర్యానానుంచి హీరోగా తిరిగి వచ్చిన ఎన్టీఆర్ సైజును ఈ ఉప ఎన్నికల ఓటమిద్వారా తగ్గించాలనే ఉద్దేశ్యమైతే అందరిలోనూ వుందికానీ. అందుకు ప్రయత్నమేలేదు. పిసిసి అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు వారానికొకసారి పచ్చి పత్రికా ప్రకటనలివ్వ. ఢిల్లీకి వెళ్లడం తప్ప, తెలుగుదేశం ఉధృతాన్ని ప్రతిఘటించేందుకు కృషి జరపడం లేదని అందరి అభిప్రాయం.

★ మా హైదరాబాదు ప్రతినిధి ★

రాష్ట్రంలో ఈ ముఖ్య తెలుగుదేశం

...కొరకు 7వ పేజీలో

- ★ ఉప ఎన్నికలలోనూ ఉదాసీనత
- ★ పన్నులు పెంచినా పలుకలేదు
- ★ నీళ్లు లేవేమని అడగరు
- ★ దేశం అసత్యప్రచారాలకు ఊలుకు పలుకూలేదు!

తెలుగుదేశానిది; అభ్యర్థి కాంగ్రెస్ వారిది. అయితే ఈ రెండింటినీ గెల్చుకోవాలని రెండుపార్టీలూ ప్రయత్నం చేస్తున్నాయి.

వీటిని గెలుచుకోవడం ఒకరకంగా ఎన్టీ రామారావుకు అత్యంత అవశ్యకమైన విషయం. జాతీయస్థాయి రాజకీయాలకు ఎదగాలనుకుని, ఇటీవల హర్యానాలోకూడా ఎన్నికల ప్రచారం చేసి లేనితనంలో, నీ రాష్ట్రంలో నే నిలుగలేదే. మా గెలుపుకు నీ తంబాలెందుకని ప్రతిపక్షాలు నిలదీయవచ్చు. జాతీయ రాజకీయాలలో అత్యంత దూకుడుగా పరుగిడుతున్న ఎన్టీ రామారావుకు ఈ బ్రేక్ పడటం ఇష్టంలేదు. అందువల్లే ఆయన సర్వశక్తులూ ఒడ్డి, ఎన్నికల పోరాటం చేస్తున్నారు క్యాబినెట్‌లోని సగంమంది మంత్రులు అప్పుడే నియోజక


## విజయీభవ!

నాకు గురుతుల్యులు

శ్రీ చింతా శ్రీరామమూర్తిగారి కుమారుడు

డా. సి. వి. సుబ్రహ్మణ్యం M.D.,

నెల్లూరు, శంకరాగ్రహారంలో

నూతనంగా వైద్యశాల

ప్రారంభించిన శుభ సందర్భంలో

నా హార్దిక విజయాకాంక్షలు!

కె. ఉమామహేశ్వర రావు,

అధ్యక్షులు, కస్తూరిదేవినగర్, నెల్లూరు.

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్

ఇది భార్గవ్ ఆర్ట్స్ చిత్రం

బాక్సాఫీస్ రికార్డుల చిత్రం



# మువ్వగోపాలుడు

S. గోపాల్ రెడ్డి B.Sc.(AG) కోడి రామకృష్ణ

నెల్లూరు కావేరి ఏ.సి. లో రోజూ 4 ఆటలు

నెల్లూరు మాధవ్‌లో ప్రతిరోజూ మ॥ 12-15 గం॥కు

# రాష్ట్రపతి అభ్యర్థిత్వంలో భగ్నమైన రామారావు కుట్ర!

రాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ల ఘట్టం పూర్తి అయింది; కాంగ్రెస్ అభ్యర్థి వెంకటరామన్ ప్రతిపక్షాల అభ్యర్థి వి. ఆర్. కృష్ణయ్యర్ గారలతో కలిపి మొత్తం ఇరవై ఇద్దరు రంగంలో ఉన్నారు. ...



కాంగ్రెస్ అభ్యర్థి
శ్రీ వెంకటరామన్

—8వ పేజీలో

### వేషం మారింది!

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారి వేషం మరలా మారింది! ...

—8వ పేజీలో


మ్యారేజ్ సీజన్ సందర్భముగా

లాటెక్స్ సూటింగులు, షర్టింగులు
సూట్స్, సఫారీస్, ప్యాంట్ బిట్స్
మిల్లు ధరలకే లభించును

అన్ని స్కూళ్ళ, కాన్వెంట్ల
యూనిఫారం వస్త్రములు
కాటన్, టెరికాటన్‌లలో
మిల్లు ధరలకే లభించును.

స్పెషల్ డిస్కౌంట్ 5%

Raymond's VIMAL
ఆథరైజ్‌డ్ షోరూం.

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి * నెల్లూరు.


## పినాకిని తీరం

### "మునలికట్టు" - ఎంతపొగరు పోతుమాట!

... దేశం అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారట; వెంకురెడ్డి కూడా అంతేనట. పూర్వం తన అన్న, వెంకురెడ్డి నాదెండ్ల గ్రూపుకు దాటిపోయి తాము నాశనమై ఇతరులను నాశనం చేశారట ఇప్పుడు కూడా వారు సొసైటీ అధ్యక్షుల నెవరినైనా కాదు ఎక్కువంటే ఎక్కువద్దు అని హెచ్చరించారు మంత్రి అంతా బాగుంది గాని నాదెండ్ల ప్రహసనానికి సంబంధించి తొందరపాటుతోనో, తెలివితక్కువతోనో చంద్రశేఖరరెడ్డి వగైరాలు తొట్రుపాటుతో తొనైనా నర్మకొని అపనిందకు గురియైనారు; తాను వివేకవంతుడు కాబట్టి శ్రీనివాసులు రెడ్డి వారిని పురమాయించి తాను బుద్ధిమంతుడనిపించుకున్నాడు అని అనాడు అనుకొన్న మాటలో నిజం లేదా? వాళ్లతో కాంగ్రెస్ కల్చర్ పోలేదట; తనది ఏ కల్చరు? కాంగ్రెస్ నమితి అధ్యక్షుడైంది ...

... కాని తరగని వారి ఉత్సాహాన్ని చూచి 'పదహారు నెలల' యువకులైన శ్రీనివాసులురెడ్డి కాదు, నావంటివారు కూడా సిగ్గుపడాలి!

ఒకర్ని మునలికట్టు అనడానికి శ్రీనివాసులురెడ్డిగారు యువకులా? 54 ఏళ్ళ వయస్సు; పెళ్ళిగిళ్ళో ఐదుగురో మనుమలు మనుమరాండ్రు- అటువంటివీరు యువకుని క్రిందికి వస్తారా? మునలికట్టులో శ్రీనివాసులు రెడ్డి ముగ్గురినే చేర్చారుకాని, ఆ నాలుగో నాయకుడి ప్రసక్తి తేలేదేమి? నోరుగలవానిని చూస్తే ఎట్టయినా భయమే గదా!

"జీవిత మాగాణములో నాటిన ఆశాబీజాల
చితుపవ్వుల పిత్తనాలు మొలిచేది
ముదిమిలోనే

—కొరకు 8వ పేజీలో


శ్రీమతి దేశొట్టి వనజాక్షమ్మ మహిళా జూనియర్ కళాశాల, కోట - నెల్లూరుజిల్లా (ఆం. ప్ర.)

# పునఃప్రారంభము

కళాశాల వేసవి శెలవుల అనంతరము 29-6-1987 తేదిన పునఃప్రారంభించబడును.

1. బైలాజికల్ మరియు ఫిజికల్ సైన్స్.
2. కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్ గ్రూప్ లలో బోధనకలదు.

విద్యార్థినులకు హాస్టలు వసతి కలదు.

ప్రవేశమునకై దరఖాస్తులకొరకు ప్రిన్సిపాల్‌గారికి రు. 5/- పంపు కొనవలయును. దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేది 11-7-1987

.యన్. సి. రెడ్డి, కరెస్పాండెంటు

# ఆంధ్రలో పుట్టి 'అల్లూరి' అనామకుడైపోయాడు!

ఒకటి సంవత్సరంలో స్వరాజ్యం అన్నారు గాంధీ మహాత్ముడు. అరవై ఏండ్లు గడిచిపోయినవి. ఒక ఏడాదిలో రాబోతుంది స్వరాజ్యం. "అదిగో వాడు కనిపిస్తూనేవుంది" అని ప్రకాశవంతమైన భవిష్యత్తుకై చిత్రించారు. దేశం విడిపోక పై, రక్తతర్పణాలలో ఎంత అబ్బురుల తమ ప్రాణాన్ని బలిదానం చేస్తారని ఎవరూ అనుకోలేదు.

అల్లూరి సీతారామరాజును గురించి వేనోళ్ళ పొగడవలసి వుంటుంది. ఆయన ఏ బెంగాలులోనో పంజాబులోనో పుట్టి వుంటే ఎంతో పెద్దగా చెప్పుకొనేవారు. భారతదేశంలో చాలామందికి ఆయన గురించే తెలియదు. ఇప్పుడిప్పుడే శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు రాసిన పుస్తకాలవల్ల, స్వర్గీయ వెన్నెలకంటి రాఘవయ్యగారు వ్రాసిన పుస్తకంవల్ల (కొంత నేను రాసిన వ్యాసాలవల్ల) కొంతవరకు చారిత్రకులలో, మేధావులలో ఆయనను గురించి పరిచయం కలిగింది. రవిపద్మ సుమిత్ సర్కార్ అనే ఢిల్లీ యూనివర్శిటీలోని చరిత్రకారుడు ఆయన గూర్చి దేశచరిత్రలో పేర్కొన్నారు. ఆంధ్రదేశంలో ఏ గొప్ప సంఘటన జరిగినా అడవిలో కాచిన వెన్నెల. చాంద్రసింగ్ ఘర్వాల్ ఇంకొక వీరుడు.

సరిహద్దు గాంధీ యనే ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నాయకత్వాన కల్లు అంగళ్ల ముందు "పికెటింగ్" చేసి ఎర్రచొక్కాలు ఒకనే కాంగ్రెస్ వాలంటీర్ల దళమ్మీద తుపాకులు కాల్చమని బ్రిటిష్ సేనాధికుడు ఘర్వాల్ రెజిమెంటుకు ఉత్తర్వు వేస్తే, దాన్ని ఉల్లంఘించారు సైనికులు చంద్రసింగ్ నాయకత్వాన. సైనిక క్రమశిక్షణకు లొంగక తిరుగుబాటు చేశారని యావజ్జీవ శిక్షకు గురైనారు.

**ప్రొఫెసర్ శేషాద్రి**
**ఆలోచనలు**
**అభిప్రాయాలు**
**ఆవేదనలు**

1937లో దేశమంతటా కాంగ్రెస్ మంత్రివర్గాలు ఏర్పడినాయి. గాంధీ మహాత్ముడు కాంగ్రెసు మంత్రులు నెలకు 150 రూపాయలు మాత్రమే తీసుకోవా లన్నారు. రాజాజీ ఎంతో వాదించి నెలకు 500 రూపాయల జీతం ఏర్పాటుచేశారు. ప్రభుత్వం అంటే తేనెతుట్టె. చేతిలోని తేనెను నాకకుండా ఎట్లా? కాంగ్రెసువారిలో లంచగొండితనం పెరుగుతున్నదని ఆనాడే కాంగ్రెసు సెక్రటరీగా వుండిన కొండా వెంకటప్పయ్యగారు గాంధీ మహాత్మునికి ఫిర్యాదు చేశారు. చిన్న చెట్టుకు చిన్నగాలి. ఆనాడు ప్రభుత్వం చిన్న చెట్టు, ఈనాడు పెద్దచెట్టు, పెనుగాలి వంటి లంచగొండితనం ఎంత చెట్టుకు అంతగాలి కదండీ!

మరల 1941లో వ్యక్తిగత సత్యాగ్రహం అంతగా చెప్పుకోదగ్గదికాదు. కొందరు రాజకీయ ఈ వరవెట్టుల ఈ కాలంలో గాంధీగారి కాంగ్రెసులో చేరటం ప్రారంభమైంది. ఎంతోకాలం నుండి కాంగ్రెసుకు క్షీణిస్తున్న ఎన్.జి. రంగాగారే నాటినుండి నేటివరకు ఏ మంత్రిగాను కాలేదుకదా? ముందు పుట్టిన చెవులకంటే వెనుకవచ్చిన కొమ్ములు వాడి. అందులో కాంగ్రెసు కోడెద్దుల కొమ్ములు!

1942లో కూడ మరల ఆంధ్రలోనే కొన్ని ముఖ్యమైన నాయకులు ఆంధ్ర సర్క్యులర్ ఇప్పటికీ బ్రిటిష్‌వారు చూపుతారు-కాంగ్రెసువారు విధ్వంసకరకార్యక్రమానికి పూనుకున్నారనే నేరాన్ని నిరూపించడానికి. రైలుకట్టాలు తీసివేయమని తంతితీగలు తెంపివేయమని కాంగ్రెస్ ఆదేశించినట్లు ఆ సర్క్యులర్లో వుండేది. కాని, అహింసాత్మకంగా జన నష్టం కాకుండ చర్యలు తీసుకోవాలని హెచ్చరికకూడ వుండేది.

1942 సత్యాగ్రహం పిలుపునివ్వటా

—కొరవ 11వ పేజీలో

# మంత్రి కసుర్లు- సభ్యుల రుసరుసలు!

శ్రీ నారసింహారెడ్డిగారు ఛైర్మన్ అయిన తర్వాత మొదటిసారిగా జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశం ముందున్న ముసళ్ళపండుగకు సంకేతంగా కన్పించింది. మేలో ప్రమాణ స్వీకారంచేసిన తర్వాత దేగా ఒకటిరెండు సమావేశాలు నిర్వహించినా అవి ఎన్నికల వంటి తతంగాలతో సరిపోయాయి. అజెండాతోసహా తతర్పందిగా జరిగిన తొలి మీటింగు ఇదే!

పాపం జి. ప్ర. ప. అధికారులు కష్టపడి రేయింబవళ్లు అజెండాకట్ట తయారుచేశారుగాని సభ్యులెవరూ దాన్ని తట్టేందుకున్న పాపానపోలేదు. అజెండేతర సమస్యలపైనే సభ్యులదృష్టి నిమగ్నమైంది, సమావేశం ప్రారంభంలోనే నాయుడుపేట మండల అధ్యక్షుడు శ్రీ చదలవాడ కృష్ణమూర్తి, రెవిన్యూ మంత్రి తనను అవమానిస్తున్నారని ఆరోపించారు, నాయుడుపేటలో ఒక హౌసింగ్ కాలనీ ప్రారంభోత్సవం తనకు చెప్పకుండా, పిలవకుండా చేయడమేకాకుండా, ఓడిపోయిన దేశం అభ్యర్థులను ప్రక్కనపెట్టుకుని తిప్పుకు తిరిగారన్నది ఆయన ఆరోపణ. ఇది జి ప్ర ప. కు సంబంధించిన ప్రశ్నకాదు- ఇవాటి చెప్పుము పొమ్మన్నారు మంత్రి. ఇద్దరికీ మధ్య పెద్ద వాగ్యుద్ధమే జరిగింది. మంత్రిగారు సహనం కోల్పోయి కసురుకోవటం మొదలుపెట్టారు, దానితో కృష్ణమూర్తికి తోడుగా కె.వి. సుబ్బారెడ్డి, ఎం.వి. నారాయణరెడ్డి లేచి గయ్‌మని అరిచారు, ఆ దాటికి జంకి మంత్రి, పరోక్షంగా క్షమాపణ చెప్పారు.


పీడబ్ల్యూడీ అధికార్లు మోటార్ల సంతర్పణలో ఇసుక దిగమింగారని ఇటీవల దైనికలో వచ్చిన వార్తని శ్రీ ఎం.వి. నారాయణరెడ్డి ప్రస్తావించి, దీనిపై విచారణ, చర్యలు ఏమీలేదా అని అడిగారు.

**జిల్లా ప్రజాపరిషత్**
**జనరల్ బాడీ**

పత్రికలలో వచ్చిన వార్తలని పట్టించుకోవటం తమకు కుదరదని, స్పష్టంగా ఫలానా సంఘటనలో అవినీతి జరిగిందని తన దృష్టికి తెస్తే చర్య తీసుకొంటానని కలెక్టర్ శ్రీ ఐ.ఎన్. కేంబ్ సమాధానమిచ్చారు. వెంటనే శ్రీ బల్లి దుర్గాప్రసాద్ లేచి తాను స్పష్టంగా చెప్పిన గోల్మాల్ సంఘటనపై విచారణలేదని విమర్శించారు. కొంతసేపు తర్జనభర్జనల తర్వాత ఆ అంశం మరుగున పడింది.

నారాయణరెడ్డి గ్రామోదయ పథకం అమలులో అధికారులు సక్రమంగా వ్యవహరించడంలేదని విమర్శించారు. కె.వి. సుబ్బారెడ్డిగారు పరిశ్రమలశాఖ అధికా

—కొరవ 8వ పేజీలో



జననం : 8.11.1928 మరణం : 17.6.1987

## •• శ్రద్ధాంజలి

మా మేనమామ

**పూనూరు రామచంద్రారెడ్డి**

(కాపువీధి-నెల్లూరు)

17-6-87 తేది మమ్ములను దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైనారు.

వారి పవిత్రాత్మకు భగవంతుని సాన్నిధ్యంలో శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ-

తుమ్మల సుబ్బారెడ్డి

మందాల సుధీర్ రెడ్డి   గూడూరు రామశేషారెడ్డి

మందాల శ్రీనివాసులురెడ్డి   గూడూరు లక్ష్మణకుమార్ రెడ్డి

# ఆత్మకూరు 'ఆనం' కోటలో ముసలం పెట్టాడు మంత్రి!

అనంతసాగరం మండలంలోని కామిరెడ్డిపాడులో ఆనం వారి అల్లుడు శ్రీ బిజ్జి పట్టాభిరామిరెడ్డి ఇంటిపై తెలుగుదేశంవారు రాళ్ళు రువ్వి, భీభత్సం సృష్టించారని తెలుస్తూంది. సొసైటీ ఎన్నికలలో పట్టాభి కుటుంబీకులు నెగ్గి పట్టు పెంచడం తమకు ఇష్టంలేదని రెవిన్యూ మంత్రి ప్రోత్సాహంతో కొత్తగా తెలుగుతీర్థం పుచ్చుకున్న కొందరు గ్రామస్తులు పేచీ పెట్టారట. దానితో వారికీ, ఆనంవారి అనుచరులకు వాగ్వివాదం మొదలై ఘర్షణగా మారి, పట్టాభి ఇంటిపై రాళ్ళు రువ్వారని, కేకలు రచ్చలతో భీభత్సం సృష్టించారని వార్త.

ఆనం సంజీవరెడ్డిగారికి పెట్టనికోట వంటి కామిరెడ్డిపాడులో మెత్తాని ముసలం పుట్టించి విషమం తెచ్చారు రెవిన్యూ మంత్రి శ్రీనివాసులరెడ్డి.

ఈ సంఘటనను ఎమ్మెల్యే డాక్టర్ వి. సుందరరామిరెడ్డి రెవిన్యూ మంత్రి దృష్టికి తీసుకపోయారని, దానికాయన ఆనంవారిమీద ఇంత వ్యతిరేకత ప్రారంభం కావడం ఆశ్చర్యమేకదా అని వ్యాఖ్యానించారని తెలుస్తూంది. "గతంలో ఆనం వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా వున్నప్పుడు మంత్రిగా నేను ఆత్మకూరువెళ్ళబోతే, "అడుగుపెడితే వీపుచీరేస్తాము" అని బెదిరించారు; ఇప్పుడు ఆ ఆత్మకూరు ప్రాంతంవారే నన్ను బ్రతిమలాడి తీసుక పోతున్నారు"-అన్నారట ఆయన.

జిల్లా నాయకులలో ఒకరి వంతం మరొకరు చూడాలనే స్థితికి దిగజారిపోవడం బాధాకరంగావుంది. కొత్త ప్రాంతాలలో బలం పెంచుకోవడానికి తపన పడడం రాజకీయవాదులు సహజలక్షణమే కాని, అందుకోసం ఇవాన్ని చెదరగొట్టడం, ఇళ్ళపైకి ఎగదోలడం అక్షమ్య హత్యా నేరమే!

## జిల్లా వార్తలు

### అనాథ బాలికను ఆదుకోండి!

ప్రకాశంజిల్లా కొండపాడు ఎస్. వి. కాన్వెంట్ స్కూలులో చదువుతున్న ఒక ఏడేళ్ళ బాలికకు హృద్రోగం దాపురించిందట. మద్రాసు డాక్టర్లు వెంటనే ఆపరేషను చేయాలన్నారట. ఈ బాలిక తల్లిదండ్రులు పేద వ్యవసాయ కూలీలట. ఈ నిర్భాగ్యపు బాలిక స్థితిపట్ల కనికరం కల్గిన పుణ్యాత్ములెవరైనా, తమ విరాళాలు శ్రీ ఎం. కె. జయలక్ష్మి, ఎస్. వి. కాన్వెంట్, కొండపాడు, పాలూరుపోస్టు, పంపాలని కోరుతున్నారు. ప్రకాశం జిల్లాకు పంపండి.

### చేడిపోయిన రేడియో

చిల్లకూరుమండలం చేడిమాల అరుంధతీయ వాడలోని పంచాయతీ రేడియో చెడిపోయి నెలలు గడుస్తున్నా రిపేరు చేయడంలేదని శ్రీ పొలాల వెంకటరావు ఫిర్యాదు చేస్తున్నారు.

### ఆత్మకూరు ఆయ్యావార్లకు పొదుపు పెనాల్టీలు

ఆత్మకూరు సమితి అయ్యవార్లనుంచి నిర్బంధ పొదుపు పథకం క్రింద ప్రతినెలా వసూలుచేసే మొత్తాలను పోస్టాఫీసులో జమచేయనందువల్ల పెనాల్టీలు కట్టవలసివస్తున్నదట; ఎస్టీ. సమ్మె సమయంలో జరిగిందట ఇది. అయితే, మా తప్పులేకున్నా మేము పెనాల్టీలు కట్టినప్పటికీ ఆరునెలలనుంచి తమ డబ్బు వాపసురావడంలేదని అయ్యవార్ల సంఘం తరఫున శ్రీ వై. మోహనరావు తెలియజేస్తున్నారు. పోస్టల్ ఎస్. పి. గారు విచారించి, డబ్బు ఇప్పించాలని వీరి కోర్కె.

### జవహర్ భారతి సంఘం

కావలి జవహర్‌భారతి కాలేజి పూర్వ విద్యార్థుల సంఘాన్ని రెక్టార్ శ్రీ డి. రామచంద్రారెడ్డి స్థాపించారు. దీనికి అధ్యక్షుడుగా శ్రీ పి. రవీంద్రరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. శ్రీనివాసులు, కె. వీరరాఘవులు, డాక్టర్ కృష్ణారెడ్డి, శ్రీమతి వి. లలిత; కార్యదర్శిగా శ్రీ వి. వెంకయ్య; కోశాధికారిగా శ్రీ ఆర్. మల్లికార్జునరెడ్డి ఎన్నికైనారు. ఈ సంఘానికి వార్షిక సభ్యత్వం 50 రూపాయలు, జీవిత సభ్యత్వం 500 రూపాయలట. త్వరలో ఒక గెస్టుహౌస్ కూడా కట్టాలని తీర్మానించారు. శ్రీ పి. రవీంద్రరెడ్డి ఇందుకు రు 10 వేలు విరాళంగా ప్రకటించారు.

### ఉదయగిరి టీచర్ల సొసైటి

ఉదయగిరి సమితి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటి అధ్యక్షుడుగా శ్రీ వి. రహంతుల్లాఖాన్; డైరెక్టర్లుగా ఎం. బాలేసు బి. కొండయ్య, ఎస్. దాపూర్ సాహెబ్, ఎళ సుబ్బరాయుడు ఎస్. కె. హంసిపూర్ గెలాచారు. వీరందరూ ఎపిటిఎఫ్ ప్రతినిధులట.

### దౌర్జన్యపరులకు మంత్రి అండ

చిల్లకూరు మండలంలోని ఆంకలపాటూరు ప్రభుత్వ భూమిలో అక్రమంగా బొగ్గు కాల్పించి స్మగ్లింగ్ చేస్తున్న ఎల్. ఎళ, రాఘాకృష్ణారెడ్డిపై ఫారెస్టు డిపార్ట్‌

—తరువ 12వ పేజీలో



### పేదకవికి సహాయపడండి!

శ్రీ జక్కా వెంకటేశ్వరుడు టీచరుగా రిటైరై, డెబ్బయేళ్ళు దాటిన వృద్ధుడైన మధురకవి. ఉపాధ్యాయుడుగా వుద్యోగ విరమణ చేసినాటికి చిల్లిగవ్వ చేత లేదు; ఎనిమిది కావ్యకావ్యాలు ప్రకటిస్తే మనం చదివి ఆనందించడానికి తప్ప, ఆర్థికంగా అతనికి ఒక్కరూపాయి సంపాదించిపెట్టలేదు. పదేళ్ళకొద్దిపాటి పాతస్కాలు పెన్షన్ కూటికిచాలదు. అతనికున్న ఆస్తల్లా అభిమానం, సంతృప్తి తిన్నా పస్తున్నా చాలినంతనే పరిమితిలో గౌరవంగా తిరుగుతున్నారు.

అతనికి ఒక చిన్న ఇల్లు వుంది; సూర్యచంద్రులు గుండ ఏందే కొంప అది. ఎండావాన అన్నట్లో పడకుండా ఈ చిన్న ఇంటిని గట్టిపరచుకోవాలని కోర్కె అతనికి తీవ్రంగావుంది. అతను ముసలి కావడంచేత దాని పదివేలరూపాయలు వేయాలని అతని కోర్కె. సహాయాన్ని దానాల పేరుతో పొందడం కష్టంటం, దయలేక అలవాటు. కాని వెంకటేశ్వరుడు మాత్రం ఆ పేరు గొప్పను కోరడం లేదు; సహాయాన్నే అర్థిస్తున్నారు.

కమ్మని కవిత్వం చెప్పగలిగిన కవి; సహృదయుడైన మిత్రుడు; భేషజంలేని వ్యక్తి; 'ప్రకాశికేక ఐదిప తుట్టె' పేరోగ విరమణ తర్వాతకూడా అస్థిమలో వున్నాడు; వెనుకబడిన వర్గాలకి కుంటుదు; సహాయానికి అన్నివిధాల అర్హుడు. అతని ఈ దీనస్థితి! మనసు కరిగిన పుణ్యాత్ములెవరైనా సహాయపడదలచుకుంటే తమ విరాళాలను శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి సెక్రెటరి- ప్రోగ్రెసివ్ యూనియన్, నెల్లూరు-1 అడ్రసుకు పంపవచ్చు.

# శ్రద్ధాంజలి



జననం : 8-11-1927 మరణం : 17-6-1987

మా వియ్యంకుడు

## పూనూరు రామచంద్రారెడ్డి

(కాపువీధి-నెల్లూరు)

17-6-87 తేది పరమపదించినారు.

వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ-

అక్కెం రమణారెడ్డి

" శాంతమ్మ

## జనవాణి

(3 వ పేజి తరువాత)

విశ్వసించుటనే వినాసి పేర్తో అక్షరాలు తీసుకొని, గాం బ్రాహ్మణ వ్యాపారాలు చేసి. దైవశక్తి మనదేశిత [illegible] చేయువారు! జాగ్రత్త!

-పోకంటి శ్రీహరినాయుడు

పెరుమాళ్ళపాడు

### ధేర్మోజా శ్రద్ధ

నెల్లూరు దర్గామిట్ట శిరోమణి నగరులోని క్ వి పి క్వార్టర్సు వెళ్ళే మెట్టుమొదటి రోడ్డులో మూడు స్తంభాలకు లైట్లు లేకుండా వుండినాయి. మేము కదే ల్పూగా కపురముంటూ గతంలో అనేక పర్యాయాలు ఈ అశౌకర్యాన్ని గూర్చి మొరపెట్టుకొన్నాము- చెప్పుకొన్నాము; కాని దిక్కులేదు. మొన్న ప్రస్తుత ధర్మోజా శ్రీ టి రమేష్ రెడ్డి తన సిబ్బందితో ఈ ప్రాంతం సందర్శించినప్పుడు ఈ లైట్లు, మురుగుకాల్వలు, కల్వర్ట్ గోతాలు వగైరాల విషయం చెప్పుకోగా వెంటనే తగిన చర్య తీసుకోగలనని వాగ్దానం చేశారు.

విశేషమేమంటే రమేష్ రెడ్డి యింటికి పోయిన వెంటనే ఏలినంగతి మన్సిపా తుండా తగిన షరత్తులు జారీ చేసినట్లున్నారు. చెప్పినగతువుకు టకీమని లైట్లు వెలిగాయి; మురుగుకాల్వలంతని జరుగు తున్నది జత గోతాయిలూకా ఏర్పడుతుం దనటంలో ఎటువంటి సందేహంలేదు. రమేష్ రెడ్డిగారి శ్రద్ధకు, క్రియాశీలత్వానికి, వాగ్దానపాలనకు నా ధన్యవాదాలు. వారిని సరైనమార్గములో పుణయోగించుకోగలిగితే సింహపురి సుందరనందనం కాగలదనే నా నమ్మకం.

నెల్లూరు -టి. నాగసామిరావు

### కుక్కల బెడద

నెల్లూరులో కుక్కలబెడద ఎక్కువగా వుంది రోడ్లమీద నడిచిపోవాలంటే ప్రజలకు భయంగావున్నది. కుక్క కరిస్తే రాబిస్ వ్యాధి పెచ్చే ప్రమాదమున్నది. రోగి ఇంజక్షను తీసుకోవాలి తగినంత వ్యాక్సీన్ ప్రభుత్వ ఆసుపత్రులలో వుండదు. ప్రైవేటుగా కొనవలసి వుంటుందిగాని, ఆ వ్యయాన్ని పామరులు భరించలేరు. మున్సిపాలిటీ వీధికుక్కలను పట్టించడం; ప్రభుత్వ ఆసుపత్రులలో చాలినంత వ్యాక్సీన్ తయారుగా వుంచడం; కుక్కకాటు ప్రమాదాన్నిగూర్చి వివరిస్తూ విరివిగా ప్రచారం జరగడం అవసరం.

నెల్లూరు -ఆలూరి ఆత్మానందం

### పేరుకే ఏ. సి!

నెల్లూరులో వుండే థియేటర్లు పేరుకే ఏ.సి.వి గాని, ప్రేక్షకులకు చల్లదనాన్ని యిచ్చేవిగావు. వేసవికాలం వచ్చేటప్పటికి ఆవి కనిపెయ్యవు ఫ్యాన్లున్న వుంటాయా అంటే అవీ వుండవు. వుండేదంతా హాలుముందు ఒకబోర్డు- 'కరెంట్ కొరత వల్ల ఏ.సి. వాడుటలేదు' అనే ఆ బోర్డు! ప్రభుత్వం కరెంటు సరఫరా చేయకుంటే టిక్కెట్టు ధర తగ్గించవచ్చు యజమానులు. పాత జనరేటర్లు పెట్టి పుణ్యంకట్టుకో గూడదా?

రేబాల -ఎస్. మనోహరరావు

### పదవతరగతి ఫలితాలు

మీరు వివిధ స్కూళ్ళకు సంబంధించిన పదవతరగతి ఫలితాలను పుత్తీర్ణత శాతంతోటి ప్రకటించారు. మంచి ఫలితాలు పదార్పయని పెంచుకోవడంకోసం కొన్ని స్కూళ్ళు తమ పాఠశాలలో చదివిన విద్యార్థులందరిని పరీక్షకు పంపడం లేదు. మంచిమార్కులు తెచ్చుకొనే తెలివిగల విద్యార్థులమాత్రమే తమ స్కూలు విద్యార్థులుగా పరీక్షకు పంపుతున్నారు తక్కినవారికి ముందుగానే టి.సి. ఇచ్చి ప్రైవేటు విద్యార్థులుగా పరీక్షలకు పంపుతున్నారు అందువల్ల స్కూలు యొక్క నిజమైన ఫలితం తెలుసుకొనుటకు అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి ప్రతి స్కూలులో పదవతరగతి మొత్తం విద్యార్థులసంఖ్య తెప్పించుకొని దాని ఆధారంగా శాతాన్ని నిర్ణయించడం సముచితంగా వుంటుంది. కొన్ని స్కూళ్ళు వ్యాపారసంస్థలుగా నిర్వహించబడుతుండడం మీకు తెలియనిదికాదు.

నెల్లూరు -డి. వి. రమణయ్య

### జిల్లా వార్తలు

(5 వ పేజి తరువాత)

మెంట్ కేసుపెట్టి దాన్ని తప్పించడానికి రెవిన్యూ మంత్రి శ్రీ నేలా శ్రీనివాసులు రెడ్డి గట్టి ప్రయత్నం చేస్తున్నారని, ముత్తుకూరు మండలాధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఆరోపిస్తున్నారు.

ఆయన పొట్టూరులో 301 ఎకరాల ప్రభుత్వ భూమి వుండగా, దానిని ఈ రాధాకృష్ణారెడ్డి ఆక్రమించుకొని, చెట్లు నరికి, దొంగ్గ కాల్చుతుండినారట.

మాదిరి ప్రాంతంలో అక్రమ దొంగ వ్యాపారం జరుగుతూందని, కాంగ్రెస్ సానుభూతిపరుడనే కక్ష తో ఆ రైతుల మీద లేనిపోని నిందలువేసి వేధిస్తున్న రెవిన్యూ మంత్రి, అప్పుడు తన అనుచరుడే భారీఎత్తున అదే స్మగ్లింగ్ చేస్తుంటే కాపాడాలని చూడడం అన్యాయం కాదా అని ప్రశ్నిస్తున్నారు వెంకటకృష్ణారెడ్డి.


# Long Awaited Kawasaki Bajaj K B 100 Motor Cycle is Finally Here at

RUSH

**PRAMI AUTO**
G.N.T. Road, Vedayapalem
NELLORE-4 Phone: 6167

**K Bajaj**
Value for Money for years

## Sale on First Come First Served basis

NOTE : Bajaj Auto Announces-Company Services and perfect repairs for your Bajaj Vehicles by their Service Engineer at Prami Auto, Nellore, Please utilise this rare opportunity and make your Vehicle perfect road worthy




జననం : 8.11.1927 మరణం : 17.6.1987

## • ఉత్తరక్రియలు •

మా ఇంటి దైవం, పూజ్యులు

## పూనూరు రామచంద్రారెడ్డిగారు

తేది 17-6-87 బుధవారం పరమపదించినారు.

### వారి ఉత్తరక్రియలు

తేది 29-6-87 సోమవారం నెల్లూరు కాపువీధిలో మా స్వగృహమందు జరుగును.

పూనూరు సుజాతమ్మ-భార్య

| కుమారులు | కోడళ్ళు |
|---|---|
| పూనూరు సురేంద్రరెడ్డి | మంజుల |
| ,, సతీష్ రెడ్డి | సరిత |
| ,, వినోద్ రెడ్డి, | |

కుమార్తె-వినయ మనుమడు-శ్రావణకుమార్ రెడ్డి